SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 37 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 28-04-2026

మహిళా బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ ఎందుకు?

## బహిరంగ చర్చకు సిద్ధమా?



- మహిళా బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సరికాదన్న సీపీఐ
- విపక్షాలను ఎండగట్టడం కాదని, బహిరంగ చర్చకు రావాలని డిమాండ్
- చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వానికి రామకృష్ణ సూచన
- డీలిమిటేషన్‌తో బిల్లును ముడిపెట్టి మోదీ డ్రామాలాడుతున్నారని విమర్శ

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తప్పుబట్టారు. మిగతా 2లో

ఇంధన కొరత ఏర్పడినందుకు

## చంద్రబాబు సిగ్గుపడాలి: షర్మిల

ఇంధన సంక్షోభంపై.. వైఎస్ షర్మిల సంచలన డిమాండ్

సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదన్న షర్మిల

రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడ్డాయని వ్యాఖ్య

కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యమని ఆరోపణ



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కేవలం సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదని, 24 గంటల డెడ్ లైన్‌తో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. మిగతా 2లో

- ★క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం
- ★ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన
- ★కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ★విద్యుత్ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.
- ★రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు.
- ★యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
- ★సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.
- ★ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై పరిశోధనలు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు.

కేంద్ర పథకాల అమలులో

# ఏపీ ముందంజ

మా లక్ష్యం అదే.. విద్యుత్ కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ

"ప్రజలను ఇబ్బంది పెడితే అనుమతులు కట్"

రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష



రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా మిగతా 2లో

ఇప్పుడు వెళ్తున్నా..

## మళ్లీ ఆరోజు తిరిగి వస్తా



- ⌘మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం
- ⌘బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- ⌘దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- ⌘టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు మిగతా 2లో

సింగపూర్‌లో డిజిటల్ పాలనపై

## ఏపీ మంత్రుల అధ్యయనం..

'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యంగా అడుగులు

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా సింగపూర్‌లో జరుగుతున్న ఏపీ మంత్రుల ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా ముగిసింది.
- ఏడో రోజున సింగపూర్ ప్రభుత్వ డిజిటల్ పరివర్తన, పౌర సేవల్లో సాంకేతికత వినియోగంపై మంత్రుల బృందం సమగ్ర అధ్యయనం చేసింది



సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న 'డిజిటల్ టు ది కోర్, అండ్ సర్వ్ విత్ హార్ట్' అనే నినాదం మంత్రులను విశేషంగా ఆకర్షించింది. సింగపూర్ ప్రభుత్వ టెక్నాలజీ విభాగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న టాన్ ఎంగ్ ఫెంగ్ మంత్రులకు అక్కడి డిజిటల్ వ్యూహాల గురించి వివరించారు. మిగతా 2లో

దేశంలో ఏపీలో తప్ప

## ఏ రాష్ట్రంలోనూ లేని ఇంధన కొరత

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత కృతిమ సృష్టి

- పెట్రోల్ డీలర్లతో కూటమి నాయకుల కుమ్మక్కు
- ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయనే ఊహాగానాలు
- అలా వినియోగదారులను దోచుకునే కుట్రకు వ్యూహ రచన
- డీజిల్ దొరక్క మత్స్యకారులు, ఆటో కార్మికులకు ఉపాధి కరువు
- రాష్ట్రంలో 70 శాతం పెట్రోల్ బంకులకు నో స్టాక్ బోర్డులు




తాడేపల్లి. నెల్లూరు:రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇంధన కొరత కూటమి ప్రభుత్వ కృతిమ సృష్టి మాత్రమే అని, పెట్రోల్ బంకుల డీలర్లతో కూటమి నాయకులు కుమ్మక్కై ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంధన ధరలు పెంచితే వినియోగదారులను మిగతా 2లో

## 'ఆగేది లేదు.. 30 రోజుల్లోనే మళ్లీ'

- వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ విందులో కాల్పుల కలకలం రేగి, ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్నా.. అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.



వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ విందులో కాల్పుల కలకలం రేగి, ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్నా.. అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన 'వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్' మిగతా 2లో

## ఇజ్రాయెల్ సైన్యానికి నెతన్యాహు గ్రీన్ సిగ్నల్

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించిన కొద్ది రోజులకే ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య దాడులు మళ్లీ మొదలయ్యాయి.



జెరూసలేం: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించిన కొద్ది రోజులకే ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య దాడులు మళ్లీ మొదలయ్యాయి. కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ మిగతా 2లో

సరఫరా లోపాల వల్లే

## కొన్ని బంకులు మూతపడ్డాయి




- ▶▶ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత... క్లారిటీ ఇచ్చిన మంత్రి నాదెండ్ల
- ▶▶రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- ▶▶కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ▶▶పెట్రోల్ బంకుల మూసివేతపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి మిగతా 2లో

- ➢రాష్ట్రంలో వాహనదారులు గత మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ దొరక్క బంకుల వద్ద క్యూలు కడుతున్నారని, సరకుల రవాణా నిలిచి పోయిందని, కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా 45 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు మాత్రం మొద్దు నిద్రపోతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ధ్వజమెత్తారు.
- ➢కేంద్రం తమ చేతుల్లో ఉందని చెప్పుకునే చంద్రబాబు... దాన్ని రాష్ట్రాన్ని చమురు ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికి ఎందుకు వాడటం లేదని పేర్ని నాని ప్రశ్నించారు.
- ➢పేర్ని నాని ఇంకేమన్నారంటే..ఆంధ్రప్రదేశ్ లో గత మూడు రోజులుగా జనం పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.
- ➢45 ఏళ్ల ఇండస్ట్రీ అని, దేశంలోనే నా కంటే అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి లేదని, ప్రధాని మోడీకి కూడా నాకన్నా ఎక్కువ ముందుచూపు లేదని చంద్రబాబు చెప్పుకుంటుంటారు.

'చమురు కష్టాల నుంచి జనాన్ని

# గట్టెక్కించలేరా బాబూ'

కూటమి ప్రభుత్వంపై పేర్ని నాని ధ్వజం

కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం నవీన్ మిట్టల్ కాలనీ

వీళ్ల కోతలకు రాష్ట్రంలో సొరకాయలు చాలవు.


ఏపీకి ఏముందని అడిగితే మా నాన్న చంద్రబాబు ఉన్నాడు




రాష్ట్రంలో వాహనదారులు గత మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ దొరక్క బంకుల వద్ద క్యూలు కడుతున్నారని, సరకుల రవాణా నిలిచి పోయిందని, కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా 45 ఏళ్ల ఇండస్ట్రీ మిగతా 2లో

చేసేదేమీ లేక 'గూగుల్'

## క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు




- ❖విశాఖకు గూగుల్ రావడం వెనుక లోకేష్ కృషి ఉందన్న అనురాధ
- ❖గూగుల్ ప్రాజెక్టును వైసీపీ అడ్డుకోవాలని చూసిందని ఆరోపణ
- ❖ఇప్పుడు క్రెడిట్ దొంగిలించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం

విశాఖపట్నంకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఏఐ హబ్ రావడం వెనుక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మిగతా 2లో

## ఎండలు మండిపోతున్నాయి

# జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి

డాక్టర్ రంగారెడ్డి



**ప్యాపిలి ఏప్రిల్ 27 (సీమ కిరణం న్యూస్):** వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ఇటు సామాన్య ప్రజలు, వాహనదారులు ఎండ తగ్గాక లేదా ఉదయం లేవగానే ప్రయాణం చేస్తే బాగుంటుంది అని పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ రంగారెడ్డి అన్నారు. ఎక్కువ ఎండ ఉన్న సమయంలో ప్రజలు తప్పనిసరిగా మజ్జిగ లేదా ఓ ఆర్ యస్ ప్యాకెట్లు వాడడం, నీరు ఎక్కువగా త్రాగడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పవర్ పెంచుతూ ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలుగుతుంది అన్నారు. ప్రయాణికులు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ప్రయాణిస్తే వడదెబ్బ తగలకుండా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఎండలు ఎక్కువగా ఉన్నాయి. వాహనదారులు ఎండలలో ప్రయాణించడం వలన మెదడు భాగంలో ఉన్నటువంటి నరాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. ఎండ తీవ్రత నుంచి తప్పించుకునేందుకు ప్రజలు, రైతులు, తెల్లని రంగు దుస్తులు, తలపై టోపీలు, టవల్ లాంటివి తప్పనిసరి అని తెలిపారు. .

# పన్ను వసూళ్ల కేంద్రాల పని వేళలు పొడగింపు

పన్ను వసూళ్ల కేంద్రాలు.. ప్రతిరోజు 14 గంటలు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27,(సీమకిరణం న్యూస్) :** ఆస్తి పన్ను చెల్లింపులపై రాయితీ పొందడానికి గడువు మరో మూడు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో, వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా పన్ను వసూళ్ల కేంద్రాల పని వేళలను పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాల్లో ఉన్న పన్ను చెల్లింపు కేంద్రాలతో పాటు వివిధ సచివాలయాల్లో ఉన్న కౌంటర్లు సైతం ప్రతిరోజు 14 గంటలపాటు తెరిచి ఉంటాయన్నారు. నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాల్లో అదనపు కౌంటర్లు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆస్తి పన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా ఏకమొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీని వినియోగించుకునే వెసులుబాటు ఏప్రిల్ 30 వరకు మాత్రమే ఉందని కమిషనర్ పేర్కొన్నారు. కావున పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కోరారు.

**పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు:**

1. నగరపాలక పాత, తాత్కాలిక కార్యాలయాలు
2. దండిగేరి, పెద్దపడఖాన 20,21వ సచివాలయాలు
3. బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు
4. గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు
5. కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు
6. లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాలు

# రహదారులపై జంతువులు వదిలితే కఠిన చర్యలు

ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే యజమానులపై చర్యలు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్):** నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పశువులను వదిలి ప్రజా భద్రతకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతున్న పశువులను ప్రత్యేక బృందాలతో గుర్తించి పట్టుకుని గోశాలలకు తరలిస్తామని పేర్కొన్నారు. పశువులను రోడ్లపై వదిలే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం గోశాలలకు అప్పగించడం, యజమానులకు జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. నగర పరిధిలో పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం నేరంగా పరిగణించబడుతుందని, ప్రజల భద్రత , ట్రాఫిక్ సౌకర్యం దృష్ట్యా ఇటువంటి చర్యలను పూర్తిగా నియంత్రించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇకపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పశువులను స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలించడం, యజమానులపై జరిమానాలు విధించడం వంటి చర్యలను క్రమం తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలు, పశువుల యజమానులు తమ జంతువులను బహిరంగ ప్రదేశాల్లో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం కోసం సహకరించాలని కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

# పక్కా ప్రణాళికతో పారిశుద్ధ్య పనులు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

విధుల్లో క్రమశిక్షణ, చిత్తశుద్ధి తప్పనిసరి







**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27 (సీమకిరణం న్యూస్) :** నగర పరిధిలో పారిశుద్ధ్య పనులను పక్కా ప్రణాళికతో చేపట్టాలని, ప్రతి శానిటేషన్ డివిజన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ స్వీయ నిర్ణయాలతో తనదైన శైలిలో పనితీరు కనబర్చాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో బాధ్యత, క్రమశిక్షణ, చిత్తశుద్ధి అత్యంత కీలకమని, పనిలో ప్రతిభ కనబర్చాలంటే ఇవే ప్రధానమని తెలిపారు. పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది ఉదయం 5 గంటలకల్లా విధుల్లో ఉండాలని, కార్మికులకు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ వేయించి 5:30 గంటలకల్లా విధుల్లోకి పంపాలని ఆదేశించారు. యూనిఫాం ధరించడం తప్పనిసరిగా ఉండాలని, రక్షణ పరికరాలు, పనిముట్లు వినియోగిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. ప్రతి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తన పరిధిలోని సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, స్వీయ నిర్ణయాలతో పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేయాలన్నారు. ప్రతి వార్డులో ట్రిపుల్ ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, తొలి దశలో రెండు మైక్రో పాకెట్స్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాలని తెలిపారు. 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిన్ పాయింట్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది చేతులతో చెత్త సేకరించరాదని, డస్ట్‌బిన్లు, పుష్‌కార్ట్ ద్వారానే చెత్త సేకరణ జరగాలని సూచించారు. అన్న క్యాంటీన్లను ప్రతిరోజు పరిశీలించి స్వచ్ఛత పనులు చేపట్టాలని, నగర ప్రవేశాలు, జాతీయ రహదారుల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి చెత్త సేకరణ వాహనానికి హానికరమైన వ్యర్థాలను సేకరించడానికి కొత్తగా అమర్చనున్న బాక్స్ ట్రైయల్ వాహనాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం





నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 13 అర్జీలు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్) :** మీ కోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు అధికారులు పరిష్కార మార్గం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 13 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. వివియస్ ఫంక్షన్ హాల్ పరిసర కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని, మరమ్మత్తులు చేపట్టాలని యు.నాగన్న అర్జీ సమర్పించారు.
2. అపూర్వ గార్డెన్స్ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు భాస్కర్, జయరాం, రమేష్ రెడ్డి, తదితరులు విన్నవించారు.

# పారిశుద్ధ్య పనులను సమన్వయంతో చేపట్టండి







నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్):** పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ రోడ్, రాజ్ విహార్, సి. క్యాంపు, లక్ష్మీనగర్, ఏ. క్యాంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5వ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది హాజరు పరిశీలించారు. కార్మికులు తప్పనిసరిగా ఉదయం 05:30 గంటలకల్లా విధుల్లో హాజరవాలని, యూనిఫాం ధరించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు పరస్పర సమన్వయంతో పని చేయాలని, అవసరమైన సందర్భాల్లో ఇతర డివిజన్ల సిబ్బంది, విభాగాలతో సైతం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పైనుంచి ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయించడం ఇన్‌స్పెక్టర్ల బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.రాజు, మునిస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

ఎంపీపీ పద్మజా రెడ్డి

**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, ఏప్రిల్ 27(సీమ కిరణం న్యూస్) :** మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీపీ బి పద్మజా రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఏఎస్పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మజా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో పి ప్రసన్నకుమారి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు బోర్ల మరమ్మత్తులకు అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు అలాగే మండలంలోని 19 పంచాయితీలకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు ఈ సందర్భంగా అన్ని పంచాయితీలకు సంబంధించి ప్రత్యేక అధికారులను చదివి వినిపించారు అలాగే మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి ఏపీఓ శ్రీనివాసులు వివరించారు అలాగే 19 పంచాయతీలకు సంబంధించి తొమ్మిది మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారని తెలిపారు గత మూడు నెలల నుంచి ఉపాధి కూలీలకు రావడంలేదని ఎంపీపీ ప్రశ్నించారు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో జేజేఎం ద్వారా పనులను ప్రారంభించినట్లు తెలిపారు అలాగే ఏఎస్ పేటలో డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి గత సమావేశంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు పంచాయతీరాజ్ ఏఈ ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ మండలంలో సుమారు 109 సిసి రోడ్ల కు 6 కోట్ల 29 లతో పనులను చేపట్టడం జరిగిందని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు అలాగే కొన్ని గ్రామాలకు లింకు రోడ్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఏఈ మల్లికార్జున పేర్కొన్నారు హౌసింగ్ ఏఈ వివేక్ వివేక్ మాట్లాడుతూ మండలంలో మొత్తం ఎనిమిది వందల తొంబై పక్కా గృహాలు మంజూరైనట్లు తెలిపారు అందులో 206 ఇల్లు పూర్తి చేశారని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు అలాగే ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఇరిగేషన్ వ్యవసాయ శాఖ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం కల్పించే వాటిపై వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీటీసీ సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానీ భాష, ఆర్ అండ్ బి ఏ ఈ అమానుల్లా, ఎంఈఓ లు ఎం జ్యోతి, డి సాయి ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ ఆనంద్, ట్రాన్స్కో ఎఇ శ్రీనివాసులురెడ్డి, చీరమన, ఏఎస్పేట పీహెచ్సీ డాక్టర్లు జ్యోతి రాణి, నరసింహస్వామి ప్రత్యేక అధికారులు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు అనంతరం ఏ ఎస్ పేట మండలంలోని పదవీకాలం పూర్తి చేసుకున్న పలువురు సర్పంచులను సోమవారం ఎంపీపీ, బి పద్మజా రెడ్డి ఎంపీడీవో పి ప్రసన్నకుమారి లు సత్కరించారు కుప్పురుపాడు, సి బి వరం, దూబ గుంట ,పొనుగోడు సర్పంచులను శాలువాలు కప్పిపూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# తిరిగి ప్రారంభమైన హుండీల లెక్కింపు..



**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట ఏప్రిల్ 27 (సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట దర్గాలో గత వారం నుండి నిర్వహిస్తున్న హుండీల లెక్కింపు శని,ఆదివారాలు సెలవు దినాలు కావడంతో బ్యాంకు సిబ్బంది లేనందున ఆగిన లెక్కింపు కార్యక్రమం తిరిగి సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారుల సమక్షంలో తిరిగి ప్రారంభించిన హుండీల లెక్కింపులో ఉదయం నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగిన లెక్కింపులో ఒక హుండీ లెక్కించారు. హుండీ నెంబర్ 1ఐ లెక్కించగా 20,22,100 నగదు 3గ్రాముల 800 మిల్లీగ్రాములు బంగారం, 803 గ్రాముల వెండి వచ్చినట్లు దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. వచ్చిందని తగుదును బ్యాంక్ అధికారులకు అప్పగించి దర్గా ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రెండవ హుండీ 1జే లెక్కింపు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధికారులు ఆదం షఫీ, ఇబ్రహీం, రవూఫ్, మొహమ్మద్ హుస్సేన్, ఖాజా మొహిద్దిన్, ఇన్స్పెక్టర్ ఖుదావన్, అలీ భాష, కెమెరా బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు, వక్ఫ్ బోర్డు సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె . వెంకటేశ్వర్లు

"ప్లాస్టిక్ రహిత భారత్" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు







**కర్నూలు వైద్యం, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్):** పర్యావరణ పరిరక్షణే లక్ష్యమని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె . వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఏ ఎస్ ఈ జెడ్ (వరల్డ్ మిషన్ సొసైటీ చర్చి ఆఫ్ గాడ్ వర్కర్ వాలంటీర్ (గ్రూప్) ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో "ప్లాస్టిక్ రహిత భారత్" అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ప్లాస్టిక్ కాలుష్యం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, దానిని అరికట్టడానికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సంస్థ వారు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం మరియు పర్యావరణానికి కలిగే ముప్పుపై విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఏ ఎస్ ఈ జెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 175 దేశాలలో నేరాల నివారణ, విపత్తు సహాయక చర్యలు మరియు పర్యావరణ పరిరక్షణలో ఏ ఎస్ ఈ జెడ్ సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె .వెంకటేశ్వర్లు సుస్థిరమైన మరియు పచ్చని భారతదేశాన్ని నిర్మించే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సదస్సులో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ఎం.వి కిరణ్ కుమార్ మరియు వా.మెహబూబ్ భాష ( డీఎస్పీ స్పెషల్ పోలీస్ ) గారితో పాటు పలువురు వైద్య నిపుణులు, ఏ ఎస్ ఈ జెడ్ ప్రతినిధులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కొరత లేదు

వాహనదారులు ఆందోళన చెంది అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

నగరంలోని పెట్రోల్ బంక్ లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్







**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్) :** పెట్రోల్, డీజిల్ కొరత లేదు, వాహనదారులు ఆందోళన చెంది అవసరానికి మించి కొనుగోలు చేయొద్దని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వాహనదారులకు సూచించారు. సోమవారం స్థానిక భూపాల్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నారాయణమూర్తి పెట్రోల్ బంక్ , అమ్మ హాస్పిటల్ వద్ద ఉన్న రిలయన్స్ పెట్రోల్ బంక్, గుత్తి పెట్రోల్ బంక్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 166 పెట్రోల్ బంక్ లు ఉన్నాయన్నారు. ప్రతి పెట్రోల్ పాయింట్ వద్ద విఆర్ఓ లు ఉండి పెట్రోల్ లోడ్ ఎంత వస్తుందనే వివరాలను ఖచ్చితంగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. క్యాన్ లు, డబ్బాలు, బ్యారెల్స్ తీసుకొని వస్తే పెట్రోల్ వేయొద్దని కలెక్టర్ షాప్ యాజమాన్యం వారిని ఆదేశించారు. గత 3 రోజుల నుండి చూస్తే ఇప్పుడు కొంచెం జన సమూహం తగ్గిందన్నారు. ఇప్పటి వరకు 15 కేసులు బుక్ చేశామని, 150 లీటరు డీజిల్, 200 లీటర్ల పెట్రోల్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎూజా, తదితర ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని సాయంత్రం నాటికి 95 నుండి 100 వరకు లోడ్ రావడం జరుగుతుందన్నారు. తద్వారా పరిస్థితి అదుపులోకి వస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ అక్కడే ఉన్న వాహనదారులతో మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ఆందోళన పడి అవసరానికి మించి కొనుగోలు చేయొద్దన్నారు. ఇటువంటి సమయంలో వాహనదారులు కూడా అధికారులకు సహకరించాలని కలెక్టర్ వాహనదారులకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పెట్రోల్ బంక్ ల వద్ద జనాన్ని లేదా క్యూ ను నియంత్రించడానికి అవసరమైన పోలీస్ సిబ్బందిని ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అత్యధిక పెట్రోల్, డీజిల్ స్టాక్ అందుబాటులో ఉంది

స్టాక్ లేదని ఆందోళనతో అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్) :** జిల్లాలో అత్యధిక స్టాక్ ఇప్పుడు మన దగ్గర అందుబాటులో ఉందని, ప్రజలు ఆందోళన చెంది ఎక్కువ మోతాదులో పెట్రోల్ కొనుగోలు చేయొద్దని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెట్రోల్, డీజిల్ అంశాలపై కలెక్టర్, ఎస్పీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని పెట్రోల్ మరియు డీజిల్ స్టాక్ వివరాలకు సంబంధించి పెట్రోల్ స్టాక్ రోజువారీ సగటు వినియోగం 2,37,000 లీటర్లన్నారు. ప్రస్తుత నిల్వ 9,16,000 లీటర్లన్నారు. 11,00,000 లీటర్లు ట్రాన్సిట్ (రవాణా లో) ఉందన్నారు. రవాణాలో ఉన్న దానితో కలిపి సుమారు 20,00,000 లీటర్ల స్టాక్ ఉందన్నారు. ఈ నిల్వ సుమారు 9 రోజులకు సరిపోతుందన్నారు. డీజిల్ స్టాక్ కు సంబంధించి రోజువారీ సగటు వినియోగం 3,17,000 లీటర్లన్నారు. బంకుల్లో ఉన్న నిల్వ 5,92,000 లీటర్లన్నారు. ట్రాన్సిట్ (రవాణాలో ఉన్నది) 11,86,000 లీటర్లన్నారు. మొత్తం స్టాక్ సుమారు 17,73,000 లీటర్లన్నారు. ఈ నిల్వ సుమారు 6 రోజులకు సరిపోతుందన్నారు. స్టాక్ పరంగా ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఈ రోజు ఉదయం తాను, ఎస్పీ కలిసి పెట్రోల్ బంకులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ఉదయానికి దాదాపు 42 బంకులు డ్రై అయిపోయాయన్నారు. మొదటి రోజు 34, మధ్యలో 32, మళ్లీ 42 అయ్యాయన్నారు. ప్రజలు ఆందోళనతో కొనుగోలు చేయడం వల్ల, క్యూలు కట్టి బ్యారెల్స్, టిన్లతో తీసుకెళ్లడం, అలాగే ఫుల్ ట్యాంక్ చేయించుకోవడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కొంచెం ప్రజల్లో ఆందోళన తగ్గిందన్నారు. ప్రజలు కూడా పరిస్థితిని అర్థం చేసుకున్నారన్నారు.. ఆందోళనతో కొనుగోలు చేయకండి, ఎందుకంటే మన దగ్గర సరిపడా స్టాక్ ఉందన్నారు. ఈ ఆందోళన వల్ల కొనుగోలు చేయడంతో ఆర్టిఫిషియల్ షార్టేజ్ (కృత్రిమ కొరత) ఏర్పడిందన్నారు. తాము నిన్నటి నుండి బిపిసిఎల్, హెచ్పిసిఎల్, ఐఓసీఎల్ మరియు జియో, నయారా ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో నిరంతరం మాట్లాడుతున్నామన్నారు. నిన్న సాయంత్రం 110 లోడ్లు పంపిస్తామని చెప్పారన్నారు. ఇప్పటివరకు 81 లోడ్లు డిస్పాచ్ అయ్యాయన్నారు. అందులో 53 లోడ్లు ఇప్పటికే కర్నూలు జిల్లాకు చేరుకున్నాయన్నారు. మిగిలిన 29 లోడ్లు రాత్రి 10 గంటల కల్లా వచ్చేస్తాయన్నారు. సీఎం చంద్రబాబు ఉదయం మరియు సాయంత్రం ఈ అంశం పై టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారన్నారు. కస్టోడియన్ ఆఫీసర్లను ఇప్పటికే పెట్రోల్ బంకుల వద్ద పెట్టామన్నారు. జన సమూహ నిర్వహణ కొరకు పోలీసుల సహకారం కూడా ఉందన్నారు. ప్రధానంగా బ్యారెల్స్ లేదా టిన్లతో వస్తే మాత్రం ఖచ్చితంగా పట్టుకుంటామన్నారు. ఇప్పటికే కేసులు బుక్ చేశామన్నారు. ఇల్లీగల్ స్టాకింగ్ (అక్రమ నిల్వ) చేయవద్దండి, పట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కాబట్టి ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీకు ఎంత అవసరమో అంత తీసుకుని, నింపుకుని వెళ్లాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. మొత్తం 166 పెట్రోల్ బంకుల్లో ఉదయం 42 బంకులు డ్రై అవుట్ ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 10కి తగ్గిందన్నారు. మిగిలిన 10 బంకులకు కూడా ఇంధనం రవాణాలో ఉంది, త్వరలోనే అవి కూడా నిండుతాయన్నారు. సేల్స్ ఆఫీసర్లతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం అని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు కంగారు పడి ఇంధనం అధికంగా కొనడం లాంటివి చేయకూడదన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారమవుతున్నాయన్నారు. దీని వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తడమే కాకుండా, ప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగి కొనుగోళ్లకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితిని అరికట్టడానికి మేము తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఇంధనాన్ని నిల్వ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అలాగే సోషల్ మీడియాపై కూడా నిఘా ఉంచామన్నారు. ఇంధనం అయిపోతుందనే తప్పుడు వార్తలను ప్రచారం చేయకండన్నారు. కొంతమంది అవగాహన లేక ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ మరియు వాట్సాప్ వంటి మాధ్యమాల్లో ఇలాంటి మెసేజ్‌లను ఫార్వర్డ్ చేస్తున్నారన్నారు. దీనివల్ల పరిస్థితి మెరుగుపడటానికి బదులు మరింత క్లిష్టంగా మారుతుందన్నారు. మన వద్ద డీజిల్, పెట్రోల్ నిల్వలు సరిపడా ఉన్నాయన్నారు.. ప్రజలు తమకు ఎంత అవసరమో అంతే ఇంధనాన్ని తీసుకోవాలన్నారు. ప్రజలు ట్యాంకులు, డ్రమ్ములు నింపేయడం వల్ల బంకుల్లో కొరత ఏర్పడుతోందన్నారు. ప్రజలు సహకరిస్తే రెండు మూడు రోజుల్లో పరిస్థితి మళ్ళీ సాధారణ స్థితికి వస్తుందన్నారు. ఎవరైనా కావాలని తప్పుడు వార్తలు ( ఫేక్ న్యూస్) సృష్టించి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా చేసినా లేదా పెట్రోల్ బంకుల వద్ద గొడవలకు దిగినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితి నియంత్రణలో ఉందని తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 7 లక్షల లీటర్ల స్టాక్ ఉండగా, రోజుకు 2.50 లక్షల లీటర్ల సరఫరా జరిగేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం సుమారు 20 లక్షల లీటర్ల వరకు నిల్వ ఉంచామని, రోజువారీ సరఫరా 3 లక్షల నుండి 4 లక్షల లీటర్ల వరకు జరుగుతోందని వెల్లడించారు. సాధారణ స్థాయితో పోలిస్తే పెట్రోల్ నిల్వలు సుమారు నాలుగు రెట్లు, డీజిల్ నిల్వలు మూడు రెట్లు ఉన్నట్లు తెలిపారు. . ఈ రోజు ఉదయం వరకు పనిచేయని కొన్ని బంకులు ఉన్నప్పటికీ, రేపటి లోపు అన్ని బంకులను తిరిగి సాధారణ కార్యకలాపాల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20 లక్షల లీటర్ల స్టాక్‌కు అదనంగా మరొక 5 లక్షల లీటర్ల పెట్రోల్, అలాగే డీజిల్ నిల్వలను కూడా పెంచుతున్నామని పేర్కొన్నారు. ఈ నిల్వలతో జిల్లాలో 6 నుండి 7 రోజుల వరకు సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని, ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సుమారు 23 రోజుల వరకు సరిపడే స్టాక్ అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారని చెప్పారు. గత మూడు నాలుగు రోజులుగా కొంతమంది వ్యక్తులు డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల తాత్కాలిక కొరత ఏర్పడిందని, అయితే పోలీస్, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో పరిస్థితి నియంత్రణ లో ఉందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.

# టి.బి నిర్మూలన కు సమగ్ర చర్యలు పోషకాహారం, చికిత్సపై ప్రత్యేక దృష్టి









జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

టి.బి రోగులకు పోషకాహార ఫుడ్ కిట్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్):** టి.బి నిర్మూలన కు సమగ్ర చర్యలు చేపడుతుందని పోషకాహారం, చికిత్సపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పరిధిలో, ప్రధానమంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రీన్ కో సంస్థ ఆధ్వర్యంలో రోగులకు పోషకాహార ఫుడ్ కిట్లను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి (టి.బి) నిర్మూనలో బాగంగా గ్రీన్ కో సంస్థ వారి ఆధ్వర్యంలో 455 మంది రోగులకు పోషకాహార ఫుడ్ కిట్లను అందజేయడం జరిగిందని టి.బి రోగులకు ప్రభుత్వం ఆరు నెలలపాటు నిరంతర చికిత్స అందజేస్తోందని తెలిపారు. రోగుల రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) పెంపు కోసం సరైన మందులు, సమయానికి చికిత్సతో పాటు సమతుల్య ఆహారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. టి.బి నియంత్రణలో పోషకాహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఈ దిశగా సహకారం అందించిన గ్రీన్ కో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, పేషంట్స్ అందుకున్న ఫుడ్ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని, వృథా చేయకుండా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్దేశిత కాలంలో పూర్తి చికిత్స తీసుకుంటే టి.బి పూర్తిగా నయం అవుతుందని, ప్రతి రోగి వైద్యుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో టి.బి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిస్టిక్ లెప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. కంట్రోలర్ అధికారి డాక్టర్ భాస్కర్, గ్రీన్ - కో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఏ.ఎస్ నాయుడు, జిల్లా క్లస్టర్ హెడ్ బడేషావలి, సీనియర్ జనరల్ మేనేజర్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒక దేశం ,ప్రాంతం అభివృద్ధి విద్యుత్తు పై ఆధారపడి ఉంటుంది

కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్




**కర్నూలు ప్రతినిధి , ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్) :** ఒక దేశం , ప్రాంతం అభివృద్ధి విద్యుత్తు పై ఆధారపడి ఉంటుంది అని కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఓర్వకల్లు మండలం పిన్నాపురం లో గ్రీన్కో సంస్థ పవర్ ప్రాజెక్టును కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి సందర్శించారు. ఇంటెగ్రేటెడ్ రెన్యూలబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన అనంతరం గ్రీన్కో కార్యాలయం లో మీడియా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యుత్ ఉత్పత్తిలో లోనే ప్రత్యేకమైనది మరియు ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్ట్ , పిన్నాపురం, కర్నూలు జిల్లా కు చెందినది అని అన్నారు .ఒక దేశము ఒక ప్రాంతము అభివృద్ధి చెందాలంటే విద్యుత్తు చాలా అవసరమని తెలిపారు. ఒక విద్యుత్ ప్రాజెక్టు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వము,రాష్ట్ర ప్రభుత్వము అనుమతి , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతి మరియు చాలా అనుమతులు అవసరమవుతాయని వీటి అన్నిటిని అధిగమించి పవర్ ప్రాజెక్టును నెలకొల్పాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మా బృందం గ్రీన్కో సంస్థల ఆహ్వానం మేరకు పిన్నాపురం పంప్డ్ స్టేషన్ ను చూసామని ఇది ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ అని దీనిని నిర్మాణం చేసిన గ్రీన్ కో సంస్థను అభినందించారు. కర్ణాటకలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి చేసే విద్యుత్తు మరియు ఇతర రాష్ట్రాల సరఫరా విద్యుత్తును వినియోగించుకుంటూ విద్యుత్ సమస్య లేకుండా పని జరుగుతున్నదని అని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాల దృష్ట్యా పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కేంద్రం కర్ణాటకలో కూడా కేవలం 125 ఎకరాలలో 3000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు శరావతిలో ఏర్పాటు జరుగుతూ ఉన్నదని త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కర్ణాటకలో గ్రీన్ కో వారి పవన విద్యుత్తు, సోలార్ విద్యుత్ ఉన్నాయని తెలిపారు.వీటి ద్వారాలభించే విద్యుత్తు ఒక్కొసారి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆగిపోయే అవకాశం ఉందని, బొగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును 30 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేయరాదని మరియు పూర్తిగా ఉత్పత్తి నిలిపి వేయాలని ప్రభుత్వాలు నిర్ణయించి ఉన్నాయి. పంప్డ్ స్టోరేజ్ ద్వారా అధిక లోడ్ విద్యుత్తు అవసరమైనప్పుడు కూడా విద్యుత్ సమస్య ఉండదని తెలిపారు. గ్రీన్కోవారు ఆంధ్రప్రదేశ్ , రాజస్థాన్,గుజరాత్,కర్ణాటక వంటి రాష్ట్రాలలో విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పి దేశ అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి కర్ణాటకకు చెందిన రాజె గౌడ రెన్యువల్ ఎనర్జీ చైర్మన్ , గౌరవ్ గుప్తా అడిషనల్ సి ఎస్ మరియు ఎనర్జీ సెక్రటరీ, గ్రీన్ కో ఎండి చలమల శెట్టి అనిల్ , మహేష్ మొదలగు గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఇంధన కొరత లేదు

సరఫరా సాధారణ స్థితిలోనే


నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

పానిక్ బాయింగ్ వద్దు.. అవసరానికి మాత్రమే ఇంధనం వినియోగించాలి:

జిల్లా యంత్రాంగం సూచనలు

పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు - బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

కూపన్ తప్పనిసరి.. క్యాన్లలో ఇంధన సరఫరాపై కఠిన నిబంధనలు అమలు



**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27, (సీమకిరణం న్యూస్) :** నంద్యాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఐఓసిఎల్ (xూజూ), బిపిసిఎల్ (ధ్రూజూ), హెచ్‌పిసిఎల్ (ూజూ) వంటి పలు పెట్రోల్ బంకులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని స్పష్టంచేశారు. ప్రస్తుతం ఎక్కడా ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరానికి అనుగుణంగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సరఫరా సజావుగా కొనసాగుతున్నందున, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 223 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, వాటిలో 33 రిలయన్స్, 2 జియో బంకులు ఉండగా, మిగిలినవి ఐఓసిఎల్ (xూజూ), బిపిసిఎల్ (ధ్రూజూ), హెచ్‌పిసిఎల్ (ూజూ) వంటి ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయన్నారు. అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని కలెక్టర్ ధృవీకరించారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం సమయంలో తాత్కాలికంగా డీజిల్ నిల్వలు తగ్గిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులతో సమన్వయం చేసి, సాయంత్రం 5 గంటల కల్లా అన్ని బంకుల్లో సరఫరా సాధారణ స్థితికి తీసుకువస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురికాకుండా, సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కాన్లలో లేదా డ్రమ్‌లలో అధిక మొత్తంలో ఇంధనాన్ని నిల్వ చేయవద్దని సూచించారు. ఇంధనాన్ని కాన్లలో సరఫరా చేయడంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు డీజిల్ కావాలంటే సంబంధిత వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ ధృవీకరించిన కూపన్ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రధాన ఆయిల్ కంపెనీల పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బంక్ వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులను పర్యవేక్షణ కోసం నియమించామన్నారు. పెట్రోల్, డీజిల్‌ను లూజ్‌గా (క్యాన్లు, బాటిళ్లలో) విక్రయించడం పూర్తిగా నిషేధించామని, కేవలం అధికారుల ధృవీకరణ ఉన్న కూపన్‌తోనే రైతులకు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నందున ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేయకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు సహకరించి పరిస్థితిని సాధారణంగా కొనసాగించేందుకు సహాయం చేయాలని అధికారులు కోరారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com